
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
శనివారం | 4 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై
# నిషేధాజ్ఞలు కొనసాగింపు....



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 03 (ప్రజాజ్యోతి)**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై మిగతా 2 లో...




## రానున్న రోజుల్లో...
# లిథియం మైనింగ్లో సింగరేణి

**వచ్చే ఏడాది కల్లా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి**

**భారత్-ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం**

**రాజస్థాన్ లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు**

**సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**రామకృష్ణాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి ):**

బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్పాదక ఇంధన వనరుల వినియోగం పైన దృష్టిసారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్, ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ మిగతా 2 లో...

## పదవ తరగతి విద్యార్థులకు మనో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**మంచి మార్కులు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి )**

విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించేలా కృ షి చేయాలని, ముందుగా వి ద్యార్థులు పరీక్షలకు సిద్ధమ య్యే సమయంలో వారిలో భయాందోళనలు తొలగిపోయేం దుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మనోధైర్యాన్ని నింపా లని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.పదవ తరగతి పరీక్షల ప్రిపరేషన్ పై శుక్రవారం సంబంధిత కేజీబీవీ, హై స్కూల్, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేక అధికారులకు గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా దిశా నిర్దేశం చే శారు.మధ్యాహ్నం భోజనం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత షెడ్యూల్ ప్రకారం వి ద్యార్థులకు ప్రత్యేక తరగతు లు, ప్రత్యేకంగా రూపొందించి న అభ్యాస దీపికలు ఫాలో అ వుతున్నారా లేదా అంశాల పై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప దవ తరగతి పరీక్షల సంసిద్ధత, పదో తరగతి విద్యార్థులకు మార్చి, ఏప్రిల్ నెలలు 'పరీక్షా' కాలం. ముఖ్యంగా మిగతా 2 లో...

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

**--జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 3: ప్రజా జ్యోతి**

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదని ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు గుర్తు వచ్చేది పోలీసులు మాత్రమేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట 13 బెటాలియన్ లో నిర్వహించిన దిక్షంత్ పరెడ్ కార్యక్రమానికి మిగతా 2 లో...

## ఆపద సమయాలలో
# ఆప ద్బాంధవుడు ఇంటర్ సెప్టర్

**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల ఆట కట్టడానికి నూతన ఆవిష్కరణ ఇంటర్ సెప్టర్**

**అత్యవసరాల సమయాలలో స్పందించే సిబ్బందితో కూడిన వాహనం ఇంటర్ సెప్టర్**

**ఒక ఏఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళ కానిస్టేబుల్ లతో నూతన ఇంటర్ సెప్టర్ వాహనం ప్రారంభం**

**జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి )**

జిల్లాలో అత్యవసర సమయా లలో స్పందించేందుకు, అసాం ఘిక కార్యకలాపాలన నివారిం చేందుకు, ప్రమాదాల నివార ణ, నేర నివారణ నేరాలను త గ్గించేందుకు జిల్లా ఎస్పీ గౌస్ ఆ లం ఐపిఎస్ దూరదృష్టి ఆలోచ నలతో మిగతా 2 లో...



## ఆపద సమయాలలో ఆపద్బాంధవుడు ఇంటర్ సెప్టర్



(మొదటి పేజీ తరువాయి...)

జిల్లాలో నూతన ఇంట ర్ సెప్టర్ వాహనాన్ని ప్రారంభిం చారు. శుక్రవారం స్థానిక పోలీసు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం లో ఈ నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని జెండా ఊపి జిల్లా ఎస్పీ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. జిల్లాలో జరిగే నేరాలను అడ్డుకట్ట వేయడాని కి జిల్లా పోలీసు యంత్రాంగం ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక ఇంటర్ సెప్టర్ వాహనాన్ని ఉప యోగించడం జరుగుతుంది. ఈ వాహనం లో ఉన్న సిబ్బంది ద్వారా ప్రమాదాలు నివారించేందుకు ఎక్కువగా ప్రమాదా లు సంభవించే హాట్ స్పాట్ ల వద్ద తగు నియంత్రణా చర్యల ను చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదాలను అరికట్టే ప్రమాదం సంభవించే ముఖ్యమైన బ్లాక్ స్పాట్ వద్ద సిబ్బందిని కేటాయించి తగు జాగ్రత్త చర్యలను చేపడుతుం దని, మహిళల పట్ల అసభ్యక రంగా ప్రవర్తించే ముఖ్యమైన ప్రదేశాలు, జాతరలు, సమావే శాలు, సభలు, ప్రజలు గుమి గూడి ఉండే కార్యక్రమాల వద్ద సిబ్బంది ఎలాంటి ప్రజల ఆస్తికి నష్టం కలగకుండా దొంగతనా లను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కేటాయించిన వి ధులను సక్రమంగా నిర్వర్తిస్తుం దని తెలిపారు. అత్యవసర స మయాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సందర్భాలలో అల్లరి మూకలపై అత్యవస రం గా స్పందించి నివారణ చర్యలను చేపడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్పెష ల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టన సీఐలు సునీ ల్, కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇంటర్ సెప్టర్ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

(మొదటి పేజీ తరువాయి...)

పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# పదవ తరగతి విద్యార్థులకు మనో ధైర్యాన్ని నింపాల్సిన బా ధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

(మొదటి పేజీ తరువాయి...)

చాలా మందిలో తీవ్ర ఆందోళన, ఒత్తిడి నెలకొనే అవకాశం ఉంటుంద ని, 'బాగా చదవాలి, రాయాలి, మంచి మార్కులు సాధించాల నే ఆలోచన నిద్రను కూడా దూ రం చేస్తుందని అన్నారు. ఈ నే పథ్యంలో వారికి మనో నిబ్బ రం కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైనే ఉంటుందని, ఉత్కంఠ, ఉద్వేగాలకు లోనుకాకుండా అవగాహన కల్పిస్తే, ఈ సమ యాన్ని సులువుగా దాటే వీలుంటుందని అందుకు మండ ల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు వచ్చే ఈ రెండు నెలలు చాలా జాగ్రత్తగా ఉండి విద్యార్థులకు అవగాహన కల్పించి మంచి మార్కులు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థులు ఎం త మంది హాజరవుతున్నారు, గైర్హాజరయ్యారు, ప్రతీ సబ్జెక్టు ల్లో విద్యార్థుల అభ్యాస సామ ర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయి, తదితర అంశాల పై అన్ని మం డలాల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన వారి పై ప్రత్యేక దృష్టి సారించి,




హో మ్ విసిట్ చేయాలనీ, ఎబిసిడి లు గా వర్గీకరించి అడప్ చేసు కొని ప్రత్యేక తరగతులు నిర్వ హించాలని, తెలియని సబ్జెక్టు ల పై అవగాహన కల్పించాల ని, విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఈ రెండు నెలలు క ష్టపడి కాకుండా ఇష్టపడి చది వేలా చూడాలని అన్నారు. ప దవ తరగతిలో మంచి మార్కు లు సాధిస్తే ముందుకు వెళతార ని, ప్రతి రోజూ ఉదయం 4.00 గంటలకు సాయంత్రం చదువు కోవాలని, త్వర లోనే తల్లిదం డ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించడం జరుగుతుందనీ అన్నారు. సంక్రాంతి సెలవులు పూర్తికాగానే పాఠశాలకు రావా లని, సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. దాతల సహకా రంతో సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలని సూచించా రు. మధ్యాహ్నం భోజనం మె నూలో ఎలాంటి సమస్యలు రా వద్దని, కొత్త మెనూ ప్రకారం వి ద్యార్థులకు అందించాలని, ఆ హార భద్రత కమిటి పర్యవేక్షిం చాలని, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవే క్షించి, విద్యార్థులు పదవ తరగ తిలో మంచి ఉత్తీర్ణత సాధించే లా కృషి చేయాలని ఆదేశించా రు. ఈ సందర్భంగా అత్యధిక వెయిటేజీ ఉండే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఇప్పటి నుంచే ప్రాక్టీస్ ఆధారిత ప్రిపరే షన్ కు ప్రాధాన్యమివ్వాలి అవ గాహన, ప్రతిస్పందన, స్వీయ విశ్లేషణ నైపుణ్యాలు పెంచుకోవాలని, మ్యాథమెటిక్స్, సైన్స్ సబ్జెక్ట్ లకు సంబంధించి బేసిక్ కాన్సెప్ట్స్ అధ్యయనం చేయా లని, ప్రతి అంశాన్ని సొంతంగా విశ్లేషించే విధంగా ప్రాక్టీస్ చేయాలని, అందమైన రాత ఉం డాలనీ, పదాలు, పేరాల మధ్య తగినంత నిడివి పాటించాలని గొలుసు కట్టు రాతలు, అక్షరం పై మరో అక్షరం రాయకూడదు పెన్ను, పెన్సిల్ పట్టుకునే విధానం చక్కగా ఉండాలి అక్షరదోషాలు లేకుండా సరిచూసుకోవాలి మొదటి వరుసలో ఎంత బాగా రాశామో.. చివరి వరకు అదే కొసాగించాలి వీటి పై విద్యార్థు లకు అవగాహన కల్పించాలని అన్నారు. గూగుల్ మీట్ లో deo ప్రణీత, కేజీబీవి కో ఆర్డినేటర్, ఉపాధ్యాయులు అజయ్, బిసి వెల్ఫేర్ రాజలింగు, తదితరులు ఉన్నారు.

## ప్రదక్షిణలు చేస్తూ ప్రాదేయపడుతున్నారు.




*మందమర్రి, జనవరి 03 (ప్రజాజ్యోతి ):*

మందమర్రి ఐ.ఎన్ .టీ.యూ.సీ కార్యాలయంలో దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నేత కంపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమయ్య మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల పై మండిపడ్డారు. రాష్ట్ర కనీస వేతనాలు చైర్మన్ జనక్ ప్రసాద్ సారథ్యంలో ఐ.ఎన్.టి.యూ.సి గెలిస్తే తమకు మనుగడ లేకుండా పోతుందని భావించిన కొన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీతో లోపాయకారి ఒప్పందాన్ని చేసుకున్నాయి అని ఆరోపించారు. తాము కొద్దిపాటి ఓట్లతో వెనుకంజలో నిలిచినట్లు ముందంజలో ఏఐటీయూసీ నిలిచిందని అందుకు కొన్ని కార్మిక సంఘాలు సహకరించాయి అని అన్నారు. గెలిచిన కార్మిక సంఘన్నీ హామీల గురించి ప్రశ్నించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో తమ యూనియన్ పై పత్రిక ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కొందరు యూనియన్ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రార్థించడం దిగజారడం తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్, కిషోర్, శంకర్ రావు, బుచ్చయ్య, భిక్షపతి, రవి కిరణ్, శ్రీనివాస్, సురేష్, రషీద్, కృష్ణ మోహన్, సుదర్శన్ రెడ్డి, భాస్కర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో పోలీసులు ప్రధాన భూమిక పోషిస్తారని, శాంతిభద్రతల పరిరక్షణలో అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారని అన్నారు. పోలీసులకు ప్రత్యక్ష సేవ చేసే అవకాశం ఉంటుందని, పోలీసు శాఖకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని, ఆపదలో ముందు గుర్తు వచ్చే పోలీసు మాత్రమేనని అన్నారు. విధి నిర్వహణలో కుల, మత, వర్గాలకు అతీతంగా విధులు నిర్వహిస్తారని, ప్రజల రక్షణకు అహర్నిశలు కృషి చేస్తారని, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ పునాది లాంటి వారని అన్నారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ 548 మంది ఎస్.సి.టి.పి.ఎస్.లు శిక్షణ పూర్తి చేసుకొని 100 శాతం ఉత్తీర్ణులై విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కానిస్టేబుల్ ఆఫీసర్గా ఉద్యోగం రాక ముందు అనేక రంగాలలో పని చేసి ప్రస్తుతం కానిస్టేబుల్ గా పోలీసు శాఖ నుండి సమాజంలో సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 1,



2024న 572 మంది ఎస్.సి.టి.పి.సి.లు రిపోర్టు చేయగా శిక్షణ కాలంలోనే కొంత మంది అగ్నిమాపక, డి.ఎస్.సి., గ్రూప్-4, జూనియర్ లెక్చరర్గా ఉద్యోగాలు సాధించగా వివిధ కారణాలతో 10 మంది శిక్షణ నుండి వెళ్ళిపోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా జిఎం సూర్యనారాయణ, మంచిర్యాల డిసిపి.భాస్కర్, అదనపు డీసీపీ రాజు, అసిస్టెంట్ కమాండ్స్ ఆర్.నాగేశ్వరరావు, టీ.కాళిదాస్, యు.ఎమ్.ఓ టి.సంతోష్ సింగ్, ఎవో ఉమేష్కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో లిథియం మైనింగ్లో సింగరేణి

(మొదటి పేజీ తరువాయి...)

సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు. రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, రాష్ట్రంలోని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టులు, జియో థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. బొగ్గు నుంచి అమ్మోనియం నైట్రేట్ తయారీ బొగ్గు నుంచి మిథనాల్ తయారీ పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధనంలో లిథియం పాత్ర కీలకంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వర్యుల సూచనలతో విదేశాల్లో లిథియం మైనింగ్కుగల సాధ్యాసాధ్యాలపైనా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణలో ఒక ప్రయోగాత్మక లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిదలో 500 పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధన రంగంలో సింగరేణిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు.

# అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కా సావిత్రిబాయి పూలే



**నార్నూర్ జనవరి 03(ప్రజా జ్యోతి )**

అణగారినమహిళలజీవితాలకుఅక్షర చుక్కాసావిత్రిబాయిపూలేఅని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలిరం నాయక్ అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారంనార్నూర్మండలంలోని తడిహడప్నూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయిపూలేజయంతివేడుకలో ఆమెచిత్రపటానికిపూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కవన కోకిల బంకట్ లాల్ మాట్లాడుతూ భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకోసంసావిత్రిబాయిపూలే దంపతులు పునాది వేశారాని,మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని తెలిపారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం మని అన్నారు కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా ఏటా సావిత్రిబాయిపూలేజయంతిని 'మహిళా ఉపాధ్యాయదినోత్సవం'గాజరుపుకుందాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పవర్ విజయ్,రాథోడ్ శ్రీనివాస్, ఆడే రమేశ్వర్,పవర్ బలిరం,జాదవ్ డీప్ సింగ్ వార్డాన్,రవీందర్ పిడి,సతీష్, రాజేష్ బాబ ఎస్ఆర్పి, సంజయ్ లు పాల్గొన్నారు

## ఏజెన్సీ సమస్యపై బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకరును కలిసిన పలు పార్టీ నాయకులు



**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 3, జనవరి**

బజార్హత్నూర్ పలు పార్టీల నాయకులు అదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారిని కలిసి సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే గత వారం క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఏజెన్సీ లో గిరిజ నేతరుల సమస్యల పై 1/70 గురించి ప్రభుత్వానికి తెలిపినందున వారికి పలు పార్టీ నాయకులు, గిరిజ నేతర సంఘం జిల్లా అధ్యక్షులు నాగోరావ్ ఝూడే,మరియు, బజార్హత్నూర్, గుడిహత్నూర్,ఉట్నూర్,ఇంద్రవెల్లి, తలమడుగు,మండలాలకు చెందిన గిరిజనేతర నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చుచు శాలువాతో సన్మానించారు అనంతరం పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ మా ఏజెన్సీ గ్రామాల సమస్యలు మీ ముందు ఉంచుతూ ఏజెన్సీ గ్రామాల ప్రజలు చాలా వరకు నష్టపోతున్నారని తెలియజేస్తూ ఏజెన్సీ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని పలు పార్టీ నాయకులు,కోరారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే

### నిర్మల్ జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య కన్వీనర్ కైలాష్



**నిర్మల్ టౌన్ డిసెంబర్,3(ప్రజాజ్యోతి )**

నిర్మల్ జిల్లా పట్టణంలోని సిపిఐ కార్యాలయంలోని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలేవర్ధంతినిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాస్ మాట్లాడుతూ అవమానాలను ధిక్కరించి,అణగారిన ఆడపిల్లలకు,అక్షరాలు నేర్పించిన భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి,నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, బాలికల జీవితంలో విజ్ఞానంతో వెలుగులు నింపిన జ్ఞాన జ్యోతి,విద్య క్రాంతిరేఖ సావిత్రిబాయి పూలే కు విప్లవ జేజేలు.. జోహార్లు. సామాజిక సాంస్కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ మన ఆశయాలను వాస్తవ చరణాలుగా మార్చుకునే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాతగా నిలవడమే సావిత్రిబాయికి మనం ఇచ్చే నిజమైన నివాళి..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ కైలాష్, ప్రవీణ్, ఆనందరావు పాల్గొన్నారు.

## ఘనంగా మాత సావిత్రిబాయి పూలే జయంతి



**నార్నూర్ జనవరి 03(ప్రజా జ్యోతి )**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్నూర్లో మాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ,"మహిళా ఉపాధ్యాయ దినోత్సవం "లో భాగంగా దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త మాత సావిత్రిబాయి పూలే కి ఘన నివాళులు అర్పించారు.జిల్లాపాలన అధికారి తలపెట్టిన ఆరోగ్య కళాశాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో డాక్టర్ ఈ రాజమణి, డాక్టర్ జె మనోజ్ వారి సిబ్బంది. కళాశాల ప్రిన్సిపల్ కేశవులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె బాలాజీ , అధ్యాపకులు ఉదయ్ కుమార్,వెంకటరమణ, .నరేష్,ఎల్ సుజాత, సుజాత, పుష్ప,జ్వాలందర్, బోధ నేతర సిబ్బంది: ఆడే కృష్ణవేణి, రుక్మిణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్లతో పని చేయించరాదు.



**నిర్మల్ అర్బన్ జనవరి 03 ( ప్రజాజ్యోతి )**

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్ పెక్టర్ సాధిక్ హుస్సేన్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ -XI కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో గల ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్ నరేందర్, సగ్గం రాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్ లు ముత్యం, నరేష్, వజ్రమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నిర్మల్ అర్బన్ జనవరి 03 ( ప్రజాజ్యోతి )**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి, 3, జనవరి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో,6,7,8,9,10, ప్రవేశాలకోసం నోటిఫికేషన్ విడుదల అయిందని,ప్రిన్సిపాల్,సంగీత, ఒక ప్రకటనలో తెలిపారు, బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల( మోడల్ స్కూల్ లో) 6,వ తరగతి నుంచి,10,వ తరగతి వరకు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు,ప్రారంభం తేదీ, 6/1/2025 నుండి, 28/2/2025 వరకు, హాల్ టికెట్ డౌన్లోడ్, 3/4/2025,) 6,10 తరగతుల వరకు, పరీక్ష తేదీ,13/4/2025,నాడు, పరీక్ష జరుగు సమయము ఉదయం 10:00గంటల నుండి,12:00గంటల వరకు,6వ తరగతి )మరియు, 7,10, తరగతులకు మధ్యాహ్నం 2:00గంటలనుండి,4:00గంటల వరకు నిర్వహించబడును, అడ్మిషన్ ఫీజు:- ఓసి విద్యార్థులకు 200రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ , దివ్యాంగ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు, 125 రూపాయలు, చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు మరియు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వబడును పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు, 9948597972, 6302205907, ఆన్లైన్ లింక్,http://Telanganams.Cgg.gov.inలో దరఖాస్తులు చేసుకోగలరని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, సంగీత పేర్కొన్నారు

## నూతన సంవత్సరం నూతన ఉత్సాహాలతో విధులను నిర్వర్తించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు కి పుష్పగుచ్ఛం అందజేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ, ఉట్నూర్ ఏఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సరం నూతన ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు అన్నారు. 2025 నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావుని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ ఐపీఎస్ పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ నూతన సంవత్సరం మరింత ఉత్సాహంతో జిల్లా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఆనంద దాయకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జిల్లా ప్రజలకు అందిస్తూ సేవలందించాలని కోరారు. నూతన సంవత్సరం వీరికి మరింత ఆయురారోగ్యాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు పెండింగ్ కేసులపై అధికారులు ఇరువురు చర్చించారు. వీరితో పాటు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హసీబుల్లా ప్రధాన న్యాయమూర్తి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ రామారావు



**నిర్మల్ టౌన్ డిసెంబర్, 3 (ప్రజాజ్యోతి)**

నిర్మల్ పట్టణంలోని బంగల్పేట్ ప్రభుత్వ పాఠశాలను నిర్మల్ జిల్లా విద్యాధికారి రామారావు పరిశీలించి, విద్యార్థులు హాజరు, వారి ప్రగతి, తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి పాఠశాల సమాచారాన్ని తెలుసుకున్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయురాలు.. సావిత్రిబాయి పూలే

**బోథ్, జనవరి 3 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి సంగీత మాట్లాడుతూ చదువుల తల్లి, మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని, ఆమె సేవలకు గుర్తింపునిస్తూ మహిళ లోకాన్ని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆమె సేవలు ఎనలేనివాని ఆమె చొరవతోనే మహిళలందరికీ విద్య అందిందని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం తాను ఎంతో కృషి చేసి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అని విద్యార్థుల కు తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని 35 మంది మహిళ ఉపాధ్యాయురాళ్లకు ఉపాద్యాయులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.పి.లతా జె.వి.పి.మాధవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు, సిబ్బందికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

### సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు

### ఆదిలాబాద్ జిల్లా పోలీసుల కీర్తి మరింత ఉన్నత స్థాయికి చేరాలి

### మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర వేడుకల నిర్వహణ



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సరం 2025 సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అందరికీ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం సందర్భంగా నూతన సంవత్సర వేడుకలను శుక్రవారం స్థానిక పోలీసు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, జిల్లా పోలీసు సిబ్బంది సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసులందరూ జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంవత్సర కాలం పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, విజయవంతంగా తనకు సహకరిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేసినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవలందించాలని సూచించారు. సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒకరు మరింత నూతన ఉత్సాహంతో ఈ సంవత్సరం విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజారక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం పాటుపడుతూ పరిరక్షిస్తూ ఉంటుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలకు మరింత చేరువై సేవలందిస్తూ జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, పోలీసు కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద, సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, ఎస్ఐబి, డిసిఆర్బి, ఐటి కోర్, పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై వినతులు స్వీకరించిన ఏకసభ్య కమిషన్

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా,, షమీమ్ అక్తర్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలిసి కలెక్టరేట్ లో బహిరంగ విచారణ ప్రారంభించి వినతులను స్వీకరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఎస్సీ కులానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వివిధ వర్గాల వారి వినతులు స్వీకరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతకుముందు ఏకసభ్య కమీషన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి సావిత్రి బాయి పూలే జయంతి, మహిళా ఉపాద్యాయుల దినోత్సవం పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి డా,, షమీమ్ అక్తర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రి బాయి పూలేను. ఆదర్శంగా తీసుకోవాలని, సమాజం లో ఉన్న అసమానతలను తొలింగెంచేందుకు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఉమ్మడి జిల్లాల నుండి వెయ్యికి పైగా వినతులు సమర్పించారని అన్నారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత, రాజేశ్వర్ గౌడ్, రవీందర్, ఉమ్మడి జిల్లా అదిలాబాద్ ఎస్సీ కార్పోరేషన్ ఈడి మనోహర్, నిర్మల్ శంకర్, మంచిర్యాల దుర్గాప్రసాద్, ఆసిఫాబాద్ సజీవన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి బాయి జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజా జ్యోతి)**

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అదిలాబాద్ జిల్లా లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘసంస్కర్తలని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించగలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని, సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రణీత, డిఈఓ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కా సావిత్రిబాయి పూలే



**నార్నూర్ జనవరి 03 (ప్రజా జ్యోతి)**

అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కా సావిత్రిబాయి పూలే అని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలిరం నాయక్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నార్నూర్ మండలంలోని తడిహడప్నూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవన కోకిల బంకట్ లాల్ మాట్లాడుతూ భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రి బాయి పూలే దంపతులు పునాది వేశారని, మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని తెలిపారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం మని అన్నారు కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా ఏటా సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకుందాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పవర్ విజయ్, రాథోడ్ శ్రీనివాస్, ఆడే రమేశ్వర్, పవర్ బలిరం, జాదవ్ డీప్ సింగ్ వార్డాన్, రవీందర్ పిడి, సతీష్, రాజేష్ బాబ ఎస్ఆర్పి, సంజయ్ లు పాల్గొన్నారు

# తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజాజ్యోతి)**

ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వ ర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సావిత్రిబాయి జయం తి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.నేడు జైపాల్ సింగ్ ముండా 122 వ జయంతి సా విత్రి బాయి పూలే 194వ జ యంతి సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుందెబ్బ) ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హక్కుల ప్రదాత భారత రాజ్యాంగంలోని 5వ,6వ షెడ్యూల్డ్ ప్రాంతాల రూపకర్త జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలు బేల మండ ల కేంద్రంలోని ఆదివాసి భవ నంలో భారత రాజ్యాంగ కమిటీ సభ్యుని గా 1938 లో ఆదివా సీ మహాసభ ఏర్పాటు చేసి ఆదిబాసి హక్కుల కోసం నిరం తరం పోరాడి మహనీయుడు జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటుకు కృ షి చేసిన మేధావి, ఆదివాసీ ప్రజలు అనుభవిస్తున్న హక్కుల (చట్టాలు, జిఓ)కోసం రాజ్యాం గ సభలో పోరాటం చేసిన జై పాల్ సింగ్ ముండాజయంతి, సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువు కోసం సంఘసంస్కర్త మహిళల కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమా కారిణి సావిత్రిబాయి పూలే జయంతి కి నేటి మహిళలు ఆద ర్శంగా తీసుకొని ఆమె పోరాట స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గోడం గణేష్(తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీ నర్ ) సిడాం నందకుమార్ (ఆదివాసి సంక్షే మ పరిషత్ మండల అధ్యక్షు లు )మడావి సాకారం (కోలం సంఘం నాయకులు ) వేట్టి మ నోజ్ (తుడుం దేబ్బ జీల్లా ప్రదా న కార్యదర్శి అదిలాబాద్ )స లాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,<ఆత్రం వసంత్ రావ్,పంద్రం రాము జిల్లా ఉపాధ్యక్షులు, ఆత్రం నగేష్ ఆదివాసి జిల్లా నాయకులు ఆదివాసి పటేల్స్ ఆదివాసి సర్పంచ్ లు, తదిత రులు పాల్గొన్నారు

# నేటి మహిళలకు సావిత్రి బాయి ఆదర్శప్రాయిణి

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజాజ్యోతి)**

నేటి మహిళలకు సావిత్రి బా యి పూలే ఆదర్శ ప్రాయురాల ని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ అన్నా రు. సావిత్రిబాయి పూలే జ యంతి సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు జి నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్, పాల్వాయి హరిష్ బా బులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావి త్రిబాయి పూలే సేవలు నేటి మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతం గి బ్రహ్మానంద్, బిజెపి రాష్ట్ర నా యకురాలు మాజీ జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి, నాయకులు మాజీ జెడ్పిటిసి ముస్తాపురే అశోక్, ఆదినాథ్ , రమేష్, మయూర్ చంద్ర, రాకేష్, తది తర జిల్లా నాయకులు పాల్గొ న్నారు.

# వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో శ్రీదేవి భాగవతం ప్రారంభం



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజాజ్యోతి)**

వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో పట్ట ణంలోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణమఠంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భాగవతం శుక్రవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. ప్రవచ కులు ఘనతుల మేఘరాజ్ శర్మ భాగవత విశిష్టతను భక్తులకు వివరించనున్నారు. ఇందులో భాగంగా స్థానిక శ్రీ కన్యక పర మేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ శోభ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య బంధువులు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు లాలమున్న. జోగు రవి. ఆకుల ప్రవీణ్ ముకుందరావు తదిత రులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక సేవలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి

### విశ్వశాంతి మహా యాగానికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి భారీ వి రాళం



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 3, (ప్రజాజ్యోతి)**

ఆధ్యాత్మిక సేవలో ప్రతి ఒక్క రూ పాల్గొని, సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కోరా రు. గత కొన్ని రోజులుగా ఆది లాబాద్ పట్టణంలోని డైట్ క ళాశాల మైదానంలో జరుగుతు న్న విశ్వశాంతి మహా యాగా న్ని సందర్శించారు.యాగం ని ర్వహిస్తున్న స్వామీజీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ని కలిసి ఆశీర్వాదం తీసుకు న్నారు. అనంతరం యాగ ని ర్వహణ కోసం తనవంతుగా శ్రీకాంత్ రెడ్డి రెండు లక్షల ఎని మిది వేల రూపాయల విరాళా న్ని అందించారు. మిగతా రోజు ల్లో జరిగే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన నిర్వాహ కులకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడ తూ సమాజంలోని ప్రతి ఒక్క రూ దైవచింతన అలవర్చుకోవాలని, దైవచింతతతోనే మా నసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. భక్తి భావంతో సమా జంలో శాంతితో పాటు జ్ఞాన స ముపార్జనసాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో పాఠ శాల, వైద్య ఆరోగ్య కేంద్రం ఎం త అవసరమో, ఆలయాల నిర్మాణం, ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించడం కూడా అంతే అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి, రంజి త్ రెడ్డి, క్రిష్ణ ,తదితరులు పాల్గొ న్నారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

**జన్నారం జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్)**



జన్నారం మండలం పొన క ల్ పట్టణంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సావి త్రిబాయి పూలే జయంతి పురస్క రించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు వెంకటేష్, రమేష్, నాగరాజు, 3 గిరి, శ్రీధర్, రాము, సతీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**బోథ్, జనవరి 3 (ప్రజాజ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శైలజ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు సాంఘిక సామాజిక సమానత్వం కోసం పోరాటం చేసిన దీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అలాగే అతివలన అక్షరాస్యులుగా మార్చుటలో ఆమె చేసిన ఆవిరాళ కృషి చాలా గొప్పదని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల బాలికల విద్య కోసం ఎంతగానో పరితపించి వారిలో జ్ఞాన జ్యోతులు నింపిన గొప్ప ఆదర్శ మహిళ అని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే వేషాదారులతో అలంకరించుకొని నృత్యాలు పాటలు నాటికలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ కల్పనా, ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ దేవి జాతరలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**బోథ్, జనవరి 3 (ప్రజాజ్యోతి)**

బోథ్ మండలంలోని పార్డి బి గ్రామంలో ప్రతి ఏటా జరిగే జగదాంబ దేవి జాతరలో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఘనంగా సన్మానించారు. బంజారా సాంప్రదాయం ప్రకారం భోగ్ సమర్పించారు. ఏర్పాటు సమావేశంలో అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రేమ్ సింగ్ మహరాజ్ 2001లో బ్రహ్మచారిగా స్వర్గస్తులైన కూడా ఆయన ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పెద్ద ఎత్తున ఇక్కడ పూజలు నిర్వహించి జాతర జరుపుతున్న గ్రామస్తులు గొప్పవారని అన్నారు. ముఖ్యంగా దీనిని ఇలాగే కొనసాగించాలని ఎలాంటి సౌకర్యాలు ఇక్కడ కావాలన్న అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చోడ లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్



**ఇచ్చోడ రూరల్ జనవరి 3, (ప్రజాజ్యోతి)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ ఎస్సీ కాలనీలో హుటా హుటిన తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈకసభ్య కమిషన్ చైర్మన్ డా క్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ (మా జీ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు) సందర్శించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీకి చెందిన దళిత నాయకులు కొల్లూరి చంద్రశేఖర్ కలి సి వెంటనే ఎస్సీ వర్గీకరణ చే యాలని వినతి పత్రాలు సమ ర్పించారు, అనంతరం తమ స్థితిగతులను వారికి వివరిం చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రేణిగుం ట సురేష్, మచ్చ గంగారం, ఎమ్మార్పీఎస్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అక్క పెళ్లిగూడ పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం



*జన్నారం :జనవరి 3( ప్రజా జ్యోతి న్యూస్ )*

జన్నారం మండలంలోని అక్క పెళ్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్, సిబ్బంది శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే 194 జయంతి వేడుకలు



*ప్రజాజ్యోతి న్యూస్: కాఘజ్ నగర్ రూరల్*

సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండు గురే శ్యామ్ రావు మరియు వసాకే.హన్మంతు వారి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమ సమాజ స్థాపనకోసం, స్త్రీ విద్యకోసం, స్త్రీల అభ్యున్నతి కోసం మహిళా హక్కులకోసం పోరాడిన సాంఘీక విప్లవకారిని, బడుగుబలహీన వర్గాలకోసం,నిమ్న జాతుల వికాసం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా సాధ్వి సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. అదేవిధంగా మాలీలు ఆర్థికంగా సామాజికంగా విద్యా,ఉద్యోగ పరంగా చాల వెనుకబడి ఉన్నామని చెప్పారు. మాలేలు గత 30 సంవత్సరాల నుండి ఎస్.టి హోదా కొరకు ఎన్నో పోరాటాలు చేసిన ఎన్నో ప్రభుత్వాలు హామీలిచ్చి మోసం చేశాయని ఎద్దేవా చేశారు. మాళీలు ఎస్.టి హోదాకొరకు తిరిగి మలిదశ ఉద్యమానికి తయారు కావాలనిపిలుపునిచ్చారు. దీనికొరకు సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని, ఈ నెల 12 తారీఖున జిల్లా, రాష్ట్ర ఎన్నికలు ఉన్నాయి అని ఈ ఎన్నికలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో మాలీల ఉన్నా అన్ని గ్రామాలలో మాలి సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ చేయాలని, దీనికి మాలి సంక్షేమ సంఘం అన్ని విధాలుగా సహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర్లే బాబురావు, కొట్రంగి రామయ్య, వడ్గురే శ్రీహరి, శ్రీనివాస్, లేండుగురే శ్రీనివాస్, లేండుగురే పాండు, మరియు మాలి సంఘం నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

**సమాచారం కోరడం మన హక్కు...**

**సమాచారం ఇవ్వడం వారి బాధ్యత...**

**ప్రతి ప్రభుత్వ కార్యాలయాలల్లో సమాచార హక్కు చట్టం యొక్క బోర్డ్ లు ఏర్పాటు చేయ్యాలి**

**సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ కొమురం భీం జిల్లా సెక్రటరీ వంగరి. ప్రవీణ్**






*ప్రజా జ్యోతి న్యూస్: (కాఘజ్ నగర్ రూరల్)*

సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్క భారతీయ పౌరుడు అవగాహన కలిగి ఉండాలి, సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అనేది ఒక వజ్రా ఆయుధంగా ఉపయోగపడుతుంది, బానిసత్వాన్ని వీడి ఎదురెళ్లి ప్రశ్నించేంతటి ధైర్యాన్ని అందించేలా ఒక చట్టాన్ని రూపొందించి మనకు అందించారు, అదే మన సమాచార హక్కు చట్టం అని అన్నారు. సమాచార హక్కు చట్టం అనేది భారత పార్లమెంటు ఆమోదించిన చట్టం, ఇది భారతీయ పౌరులు ప్రభుత్వ అధికారుల నుండి సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రతి ఒక్కరికీ భావప్రకటన, వాక్ స్వాతంత్ర్యం ఉంది. సమాచార హక్కు చట్టం భారతీయ పౌరుని ప్రాథమిక హక్కును పరిరక్షిస్తుంది. భారత ప్రభుత్వం 12అక్టోబర్ 2005తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఇంతకు ముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధానపరిషత్ సభ్యులకు మాత్రమే ఉన్నటువంటి ఈ సౌకర్యాన్ని, భారత దేశ ప్రజలందరికి హక్కు కల్పించింది. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం అమలులోకి తెచ్చింది. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి అదేవిధంగా ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలు అడగకపోయినా వారంతట వారే వారి విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన గురించి ప్రజలకు తెలియచేసేలా మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయపౌరసమాచారఅధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి మరియు కాలేజి లల్లో చదువుకుంటున్న వారికి కూడా పాఠాల రూపంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తూ వారి అభ్యుదయకు తోడ్పాటు పడాలని కోరారు.

## సేవా జ్యోతి శరణాలయం లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



*బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి )*

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం, తాండూర్ మండల పరిధిలోని, రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల సేవాజ్యోతి శరణాలయం లో "సావిత్రి భాయి పూలే జయంతి" వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ, నాడైనా నేడైనా అభాగ్యుల విషయం లో అన్యాయం జరుగుతోందని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు పనిచేయడం లేదని, అందుకే తమకు ఉన్నంతలో నలుగురికి ఉపయోగపడాలని నిరంతరం సేవలు చేస్తున్న సేవా జ్యోతి శరణాలయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, నిర్భాగ్యులకు నిరాశ్రయులైన వారికి నిరంతరం తోడుండాలని, మతిస్థిమితం లేని మహిళలకు ఆశ్రయం కల్పించి ఆదరిస్తారని దాతలు ఎవరైనా ముందు కు రావాలని కోరారు, ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే ఫోన్ ఫే నెం:9666152321కు ఆర్థిక సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడ సావిత్రి భాయి పూలే జయంతి రోజున "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అని తెలిపారు, ఆమె ఆశయాల సాధనకు నిరంతరం కృషిచేస్తానని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేసారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతి



*కాగజునగర్ టౌన్, జనవరి 3 (ప్రజా జ్యోతి ):*

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఘననివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం అని మాలి సంఘానికి మాలి సమాజానికి రాష్ట్రప్రభుత్వం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించడంతో పాటు బీసీలకు తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా అన్ని విద్యాసంస్థల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల వాళ్లు రాజకీయాలకతీతంగా, బహుజన కులాలన్నీ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకొని విద్యా వ్యాప్తి కోసం,సమసమాజ నిర్మాణం కోసం, స్త్రీ విముక్తి కోసం ఆమె చేసిన సేవలను యావత్ ప్రపంచానికి తెలియజేయాలని కోరారు.

## ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

*బెల్లంపల్లి,జనవరి 03(ప్రజాజ్యోతి )*



మంచిర్యాల జిల్లా; బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్. ఎన్నం.అశోక్ మాట్లాడుతూ తాండూర్ మరియు భీమిని కన్నెపల్లి మండలాల్లో ఆర్థిక అక్షరసత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీమ్స్ పైన ఆన్లైన్ మూసాల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మరియు అంతర్గత ఫిర్యాదుల విధానము అకౌంట్ ఓ పెన్ సురక్షిత బ్యాంకింగ్ పద్ధతుల పైన బ్యాంకు పేరు పైన వివిధ బోగస్వ్యాపార సంస్థల ఆగడాలను అది కట్టడమే లక్ష్యంగా ఖాతాదాలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంక్ ఆధీనంలో వినియోగదారులకు అన్ని రకాల వినియోగదారులకు అన్ని రకాల వినియోగదారులకు అన్ని రకాల వినియోగదారులకు అన్ని రకాల బీమా సౌకర్యాలు,బంగారు ఆభరణాల పై రుణాలు,వ్యవసాయ రుణాలు పొదుపు సంఘాల రుణాలు వంటి అనేక సేవలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధన మేరకు అందిస్తున్నట్టు తెలిపారు.మరియు సెంట్రల్ ఫర్ ఫైనాన్స్ కౌన్సిలర్స్ రవి మాట్లాడుతు ఆడపిల్లను పుట్టిన 0 టు 10 సంవత్సరాలు లోపు పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన చేయించుకోవాలని ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్ని సౌకర్యాలు అన్ని ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్లర్ బి రవి, షకీల్ భాయ్,అబ్బు , ఏజాశ్ తదితరులు పాలుగొన్నారు

## మాంజ వాడకం నిషేదం : బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

*బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి )*



బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు. సంక్రాంతి సంద ర్భంగా చైనా మాంజ విక్ర యించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి అంటే పండుగ తర్వాత చైనా మంజా వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## మైనార్టీ నాయకున్ని పరామర్శించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

*బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి)*

బెల్లంపల్లి బిఆర్ఎస్ మైనారిటీ టౌన్ జనరల్ సెక్రెటరీ కలీం కి ఇటీవల ఆపరేషన్ జరిగిందన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది,అలాగే వారితో పాటు బెల్లంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కోఆప్షన్ నెంబర్ వాజిద్ , బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలిభాయ్ , టౌన్ మైనార్టీ నాయకులు సాజీద్ , కలీల్ , జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




*కౌటాల :జనవరి -03(ప్రజా జ్యోతి )*

ఈరోజు కౌటాలా C.I ముత్యం రమేష్ గారి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF ) క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, నాణ్యమైన విద్యను అందించి వారి సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో నాణ్యమైన బోధన అందిస్తూ, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, కౌటాల మండల విద్యాభివృద్ధికి మీ వంతు కృషిచేస్తూ,సహకరించాలని,వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే హక్కుల కోసం పోరాడే సంఘంలో సభ్యులుగా ఉన్నందుకు అభినందనలు తెలియజేశారు. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘముగా నూతన సంవత్సరంలో నవ ఉత్తేజంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ★సోయం ఇందు రావ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వినోద్, గుణాకర్ చౌదరి, మరియు ఉపాధ్యాయులు కిష్ట, ప్రశాంత్ ,విట్టల్ ,తిరుపతి, సాయి కుమార్,చిలుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

### మంచిర్యాల జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*మంచిర్యాల జనవరి 3: ప్రజా జ్యోతి*



సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని బిసి సంక్షేమ సంఘం ఏరియా నాయకుడు బద్రి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని సింగరేణి మైన్స్, డిపార్ట్మెంట్స్ లో మాత సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలను బిసి సంక్షేమ సంఘం కన్వీనర్, కో కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవం సమానత్వాన్ని అందించడంలో సావిత్రిబాయి పూలే పాత్ర మరువలేనిది అన్నారు. తన భర్త జ్యోతి రావు పూలే తో కలిసి స్థాపించిన బాలికల పాఠశాల భారత విద్య చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా మైనింగ్ డిపార్ట్మెంట్స్ సభ్యులు, సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



*రామకృష్ణాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి ):*

రామకృష్ణాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను బాలికల సెకండరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయురాళ్ళకు శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సామాజిక మార్పును అట్టడుగు స్థాయి నుండి తీసుకురావడానికి ఎంతో కృషి చేసారని తన జీవిత బాగస్వామి సంస్కరణవాది అయినా జ్యోతిరావు పూలేతో కలిసి కుల వ్యవస్థ పై సమూలంగా పోరాటం చేశారని అన్నారు.జ్యోతిరావు పూలే ఆరంభించిన సత్య శోధక్ సమాజ్ కు 1893 సంవత్సరంలో నాయకత్వం వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ జంగం కళ, అర్రం విద్యాసాగర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, అధికార ప్రతినిధి ఒడ్నల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, గొపు రాజం, కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, నాయకులు కట్లా రమేష్, పూల్లూరి కళ్యాణ్, పందిరి లింగయ్య, రాం సాయి, రాచర్ల సరేశ్, పోగుల లచ్చయ్య, వెంకటేష్, శివ, మహిళ నాయకురాలు సునీత, పుష్ప, శారద, సృజన పాల్గొన్నారు.

## మహిళలకు విద్యా హక్కు కల్పించింది సావిత్రిబాయి పూలే

### బిజెపి నేత కొయ్యల ఏమాజి



*బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి )*

మహిళలకు విద్య ఉంటేనే సమానత్వం వస్తుందని, దాని కోసం తన జీవితాన్నే ఫణంగా పెట్టిన మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. శుక్రవారం రోజున ఆమె 194 వ జయంతిని మంచిర్యాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ మహిళలకు విద్యా లేకుండా పురుష ఆధిక్యం ఉన్న సమయంలో సమాజం నుండి, ఉన్నత వర్గాల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొని మహిళలకు చదువు నేర్పించిందని అన్నారు. మహిళలకు విద్య ఆవశ్యకత గురించి మొదట సమాజానికి దారి చూపించింది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నరాజ సిసోడియా, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ వర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి తుల మధుసూదన్ రావు, విజయ్ కుమార్, న్యాయవాది కర్రే లచ్చన్న, సుధాకర్ రావు, రాజమౌళి, బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



*బెజ్జూర్ జనవరి 3( ప్రజా జ్యోతి )*

మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా మాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సంగం జెండా ఆవిష్కరణ చేశారు మహనీయురాలు చేసిన సేవల గురించి గుర్తు చేశారు. త్యాగమూర్తి చదువు యొక్క గొప్పతనాన్ని చాటిన గొప్ప మహనీయ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షుడు ఆదే అశోక్. సంఘం నాయకులు. కోట్రంగి రామకృష్ణ. రమేష్. కావిడే సురేష్. . మోహన్. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్పి ఓసి నుండి ఆర్ జి 2 డివిజన్ కి బదిలీపై వెళుతున్న శ్యామ్ సుందర్

### - ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం



*నస్పూర్, జనవరి 3 (ప్రజాజ్యోతి ):*

ఎస్ఆర్పి ఓసి లో ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లో పనిచేసి బదిలీపైన ఆర్ జి 2 కు వెళుతున్న శ్యామ్ సుందర్ ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షుడు ఎస్ఆర్పి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు జెట్టి ఆదేశాల మేరకు ఎస్ఆర్పి ఓసి ఐఎన్టియుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో శ్యాం సుందర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టియుసి కేంద్ర బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ ఇంతకాలం ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ ఓసి లో సింగరేణి సంస్థకు కార్మికులకు అనేక సేవలు అందించి శుక్రవారం బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయం కానీ ఉద్యోగం రీత్యా బదిలీలపై ప్రమోషన్లపై వెళ్లడం సహజం కానీ వారు ఎక్కడ కార్మికులకు ఐఎన్టియుసి కి సహాయ సహకారాలు అందించాలని వారిని కోరారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకలు సాధించడంలో వారు తనదైన శైలిలో ఉత్పత్తి సాధించి సింగరేణి ఉన్నత అధికారులతో కార్మికులతో ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రీజనల్ జనరల్ సెక్రెటరీ జీవన్ జోయల్, సెంట్రల్ సెక్రెటరీలు జగన్, కాలువ శ్రీనివాస్, తోకల వెంకటస్వామి మారుతి, బ్రాంచ్ పిట్ కమిటీల నాయకులు కందుల శంకరయ్య, మరాఠీ పోశం, ప్రతాప్, మదన్ గంగి లక్ష్మణ్, సతీష్, వినోద్, నీలం శ్రీనివాస్, గుండాల మల్లేష్ పాల్గొన్నారు.

## రైతు కూలీ సంఘం సమైక్య ఆధ్వర్యంలో మాత సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం



*నస్పూర్ జనవరి 3 (ప్రజాజ్యోతి ):*

గోదావరిఖనిలో శుక్రవారం పిఓడబ్ల్యూ (స్త్రీవిముక్తి), రైతుకూలీ సంఘం (ఆర్సిఎస్ ),ఏఐఎఫ్టియు, ఎస్జిఎల్బికేఎస్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏఎఫ్సి )ఆధ్వర్యంలో మాత సావిత్రిబాయి పులే జయంతి సభ జరిగింది. ఈ సభకు నస్పూర్ నుండి ప్రజా సంఘాల నాయకులు ఎం రాయమల్లు, ఎం పోచమల్లు, జి అంజన్న, జి రాములు, పల్లె లింగన్న, బి యాకయ్య, కే శంకర్, బి కృష్ణస్వామి, యాకుబ్, వెల్తురు సదానందం, టీ రత్నకుమార్, ఆర్ రాజు, రాజేశ్వరి, మణెక్క, లక్ష్మి, ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్



బెల్లంపల్లి, జనవరి 03(ప్రజాజ్యోతి)

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలనే తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్ర వారం కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. భారత దేశ విద్యారంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. జీవితాన్ని త్యాగం చేశారు.. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, స్వాతంత్రానికి పూర్వమే భారతదేశంలో మహిళల విద్యాభివృద్ధికి తన జీవితాన్ని త్యాగం చేసి మహిళా లోకాన్ని ముందుకు నడిపించిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే బాటలో నడుద్దామని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు పాడిన పాటలు, చెప్పిన పద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి



వాంకిడి, జనవరి 03(ప్రజా జ్యోతి)

కొమురం భీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్ లో ఆసియాలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 19వ శతకంలోనే మహిళల హక్కుల కోసం మరియు మహిళల్లో విద్యను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప సంగ సంస్కర్త,విద్యావేత్త,కవయిత్రి,గొప్ప రచయిత సావిత్రి బాయి పూలే అని బారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. ప్రతీ ఒక్క మహిళా సోదరీమణులు సావిత్రి భాయి పులే గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పెర్గొన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రోషన్ ఉప్రే,దుర్గం శ్యామ్ రావు, దుర్గం శ్రీనివాస్,ఉప్రే ఇంద్రజీత్,ఉప్రే నాగ్సేన్, మహులకర్ అరుణ్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన జర్నలిస్టులు

వాంకిడి జనవరి 03 ప్రజా జ్యోతి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కే విశ్వప్రసాద్‌రావుకు గురువారం వారి నివాసం వద్ద ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జర్నలిస్టుల్లు ఆర్ తిరుపతి జాడి శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిసి బొక్కే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజల అదుబాటు ఉంటూ ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వనికి ప్రజలకు వారధి ఉండాలని వారు సూచించారు.

# సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత ఆయిడపు శ్యామల






నస్పూర్ జనవరి 3 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే అవార్డు ప్రకటించింది. సావిత్రిబాయి పూలే 194 జయంతి ఉత్సవాలు రవీంద్ర భారతి హైదరాబాదులో శుక్ర వారం 10 గంటలకు ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లోని మూడవ వార్డు కృష్ణ కాలనీకి చెందిన ఆయిడపు శ్యామలకు సావిత్రి పూలే అవార్డు బహుకరణ ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతరావు, తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సమక్షంలో అవార్డు బహుమతి ప్రధానం జరగడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయిడపు శ్యామల పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు..

మందమర్రి, జనవరి 03 (ప్రజాజ్యోతి ):




మందమర్రి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. శిక్షణలో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్ (డిసిఏ) తరగతులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కోర్సులకు దరఖాస్తు చేసుకోవలసిన మహిళలు 04.01.2025 నుండి 09.01.2025 వరకు మందమర్రి జి.ఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్,సింగరేణి సేవా సమితిలో దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు సింగరేణి సేవా సమితి సెల్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు 7032878575, 8688150431.

## సకల దేవత స్వరూపమైన గోమాల ధారణ

రామకృష్ణాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి ):



రామకృష్ణాపూర్ శ్రీవిజయ గణపతి దేవాలయంలో సనాతన హైందవ సంస్కృతి సాంప్రదాయాలలో ఎంతో ప్రాముఖ్యంలో ఉన్న (గోమాత) గోమాల మాల ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు పానిపట్ల అంబా ప్రసాద్, బూరుగుపల్లి రామకృష్ణమూర్తి పురోహితులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతను ముక్కోటి దేవతా స్వరూపంగా భావించి పూజించేవారని అన్నారు.ఈ కలియుగంలో ఆచరించేవారు లేక గోమాత విశిష్టత తెలియక మరిచి ఆచరించలేని స్థితిలో ఉన్నారని గమనించి మొట్ట మొదటిసారిగా రామకృష్ణాపూర్ విజయ గణపతి దేవాలయంలో మకర సంక్రాంతి సాయంకాలం ఉత్తరాయన పుణ్య ముహూర్తంలో గోమాత మాలధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంలో నాలుగు మార్లు మాల వేసుకునే అవకాశం ఉంటుందని మకర సంక్రాంతి మొదలుకొని ఉగాది, పొలాల అమావాస్య, గోపాష్టమి, గీత జయంతి రోజులలో మాలలు వేయబడునని అన్నారు.11 రోజుల మాల, 21 రోజుల మాల, 41 రోజుల మాలలు వేయబడునని గోమాల కమిటీ వారు పేర్కొన్నారు.ఇట్టి సదవకాశాన్ని సర్వజనులందరు సద్వినియోగ పరుచుకొని సకల దేవత స్వరూపమైన గోమాత మాలధారణ నిర్వహించి ముక్కోటి దేవతలకు ఒక అద్భుతమైన మాల వేసుకునే పుణ్య ఫలం దక్కుతుందని అన్నారు.భగవద్గీత రచించిన శ్రీకృష్ణపరమాత్ముడు గోమాతలో ముక్కోటి దేవతలు కొలువై ఉన్నారని గ్రహించి గోవుల కాపరిగా మారి గోవులను మేతకు తీసుకెళ్లేవాడని సనాతన హైందవ చరిత్ర చెబుతున్న నీతి అన్నారు. ఇట్టి అవకాశాన్ని మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కేంద్రంగా నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నమన్నారు.ఈ అవకాశాన్ని మంచిర్యాల పట్టణ ప్రాంత భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలనిసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. మరిన్ని వివరాలకు 8919182602, 9963165084 9949925504, 9866698244.నంబర్స్ లను సంప్రదించవచ్చని తెలిపారు.

## వర్గీకరణ కు వ్యతిరేకంగా కమిషన్కు వినతిపత్రం

వాంకిడి,జనవరి 03(ప్రజా జ్యోతి )



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ వర్గీకరణపై శుక్రవారం 03.01.20 25 ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ కు వచ్చిన డాక్టర్ జస్టిస్ శమీం అత్తర్ ఏకసభ్య కమిషన్ కు వర్గీకరణ కు వ్యతిరేకంగా భారతీయ బౌద్ధమసభ జిల్లా కమిటీ, అంబేద్కర్ సంఘం వాంకిడి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. భారత రాజ్యాంగం అన్నగారు కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను యధాతతంగా కొనసాగించా లని ఇట్టి వినతి పత్రంలో కోరడమైనది. అంతకుముందు ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో భారతీయ బహుత్ మాస ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా వెల్లి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341,342,343 ప్రకారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎక్కడ వర్గీకరణకు సంబంధించిన విషయాన్ని పొందుపరచలేదని భారత రాజ్యాంగం ప్రకారం యదా విధంగా కొనసాగించాలని కమిషన్ను కోరడమైనది. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కర్, ఉపాధ్యక్షులు సునర్కర్ తుకారం, ఉప్పర వినేష్, శ్యామ్ రావు దుర్గే పుల్లయ్య కామెడి, దుర్గం శ్యాంబ్రావు సమాజ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రోషన్ నాగ్సన్, అరుణ్ ఇంద్రజిత్, దుర్గం మనోజ్, దుర్గం శ్రీనివాస్, జాడీ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.